ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
గురువారం
18 సెప్టెంబర్
2025





# ఎస్.వీ.ఎన్‌లో ఘనంగా హైదరాబాద్ లిబరేషన్ డే వేడుకలు

## పతాకావిష్కరణ చేసిన ఫౌండర్ గొట్టిపర్తి భాస్కర్







యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: యాదగిరిగుట్ట పట్టణంలోని ఎస్.వీ.ఎన్. డిజిటల్ స్కూల్‌లో బుధవారం హైదరాబాద్ విమోచన దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ఫౌండర్ గొట్టిపర్తి భాస్కర్, ప్రిన్సిపాల్ గొట్టిపర్తి మాధురి, డైరెక్టర్, గొట్టిపర్తి వృతిక్ లు మాట్లాడారు. పాఠశాల ఆవరణలో జరిగిన ఈ వేడుకలో జాతీయ జెండాను గొట్టిపర్తి భాస్కర్ ఆవిష్కరించారు. విద్యార్థులు దేశభక్తి గీతాలను ఆలపించి, నాట్య ప్రదర్శనలు ఇచ్చారు. హైదరాబాద్ నిజాం పాలన నుండి ఎలా విముక్తి పొందిందో వివరిస్తూ పలువురు విద్యార్థులు ప్రసంగించారు. ఈ సందర్భంగా పాఠశాల ఫౌండర్ గొట్టిపర్తి భాస్కర్ మాట్లాడుతూ, భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, హైదరాబాద్ రాష్ట్రం నిజాం పాలనలో ఉండేదని గుర్తుచేశారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో 'ఆపరేషన్ పోలో' ద్వారా హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైందని తెలిపారు. ఈ ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలని ఆయన పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ గొట్టిపర్తి మాధురి మాట్లాడుతూ, భవిష్యత్ తరాలకు ఈ ఉద్యమ చరిత్రను తెలియజేయాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలని, మన చరిత్రను గౌరవించాలని సూచించారు. డైరెక్టర్ గొట్టిపర్తి వృతిక్ లు మాట్లాడుతూ, స్వాతంత్ర్యం ఎంత కష్టంతో వచ్చిందో మనందరం గుర్తుంచుకోవాలని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 20వ తేదీ నాటికి బకాయిలు ఇవ్వకపోతే బాస్ స్కీము పిల్లలు ఇంటికే...!!





### "బాస్" స్కీము స్కూల్స్ నిర్ణయాన్ని అధికారులకు వెల్లడించిన ప్రతినిధులు

### నాలుగేళ్లుగా స్కాలర్ షిప్స్ ఇవ్వకపోతే పిల్లలకు తిండేట్లా పెట్టాలి?!

### బీఏఎస్ విద్యార్థుల బిల్లులు ఇవ్వాలని అధికారులకు మొర

యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీమ్ పిల్లలకు భోజనాలు పెట్టడానికి అప్పులు చేసాము...నాలుగేళ్లుగా ప్రభుత్వం విద్యార్థుల ట్యూషన్, మెస్ బిల్లులు చెల్లించకపోవడంతో పాఠశాలలు నడపడం దుర్భరంగా మారింది. వెంటనే పాత బకాయిలు, ఈ ఏడాది రెండు విడతల స్కాలర్షిప్ లు 20వ తేదీ నాటికి ఇవ్వకపోతే బాస్ స్కీము పిల్లలు ఇంటికి పంపిస్తామని అధికారులకు లిఖిత పూర్వకంగా తెలిపారు. బాస్ స్కీము స్కూల్స్ కన్వీనర్ మారం లింగారెడ్డి, కో కన్వీనర్ రాయిరెడ్డి, గౌరవాధ్యక్షులు కే. వీరన్నల ఆధ్వర్యంలో వ్యవహర్తలు సంతకాలు చేసిన లేఖను అధికారులకు అందజేశారు. పాఠశాల విద్య విద్యార్థికి పునాది వంటిదని తెలిసినా స్కాలర్షిప్స్ చెల్లించే విషయమై జరుగుతున్న జాప్యం అటు విద్యార్థులకు ఇటు పాఠశాలలను నిర్వహణకు ఇబ్బందిగా మారింది. నాలుగు సంవత్సరాలుగా మెస్ ట్యూషన్ ఫీజులు విద్యార్థులకు చెల్లించకపోతే పాఠశాలలు ఎలా నడుస్తాయి... ఇక ఈ పిల్లలను మెయింటైన్ చేయడం మా నుంచి కాదు... ఈనెల 20 లోగా పెండింగ్ బకాయిలు, ప్రస్తుత రెండు విడతల స్కాలర్షిప్ లు విడుదల చేయకపోతే ఆ విద్యార్థులను స్కూల్ లోకి రానిచ్చేది లేదు...ఇంటికి పంపించివేస్తామని ఎస్టీ, ఎస్. సీ శాఖల ఉన్నతాధికారులకు బెస్ట్ అవైలబుల్ స్కూల్ కరస్పాండెంట్లు వినతి పత్రాలను అందజేశారు. గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్, ఎస్.సీ సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీలను బుధవారం కలిసి తమ బాధలను వివరించారు. 2022బి 23 విద్యా సంవత్సరం నుంచి ఇప్పటివరకు స్కాలర్షిప్లు, మెస్, ట్యూషన్ బిల్లులు చెల్లించకపోవడంతో విద్యార్థులను ఎస్సీ, ఎస్టీ వర్గాలపై ఉన్న మమకారంతో సొంత ఆస్తులను తాకట్టుపెట్టి భోజన వసతి కల్పించాం... ఇంత ఆలస్యం అయినా నిధులు విడుదల చేయడానికి ప్రభుత్వం వెనుకడుగు వేయడం మాకు గుదిబండగా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో హాస్టల్స్ నడపలేం ఇప్పుడున్న దశలో స్కూల్స్ నడపలేని స్థితిలో ఉన్నాం. ఉపాధ్యాయులకు వేతనాలు ఇవ్వలేకపోతున్నాం... నాలుగు సంవత్సరాల నుంచి అప్పులు చేస్తూ వచ్చాం... బడ్జెట్ ప్రైవేట్ స్కూల్స్ పరిస్థితి మీకు తెలియంది కాదు అర్థం చేసుకోవాలని కోరుతున్నాం అని పాఠశాలల కరస్పాండెంట్లు కమిషనర్ కు వివరించారు.

**ఒత్తిడి చేసి అడ్మిషన్లు చేయించారు**

విద్యా సంవత్సరం ప్రారంభంలో రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లు, జిల్లా విద్యాశాఖ అధికారులు, ఎస్సీ, ఎస్టీ డెవలప్మెంట్ శాఖల అధికారులు 15 రోజుల్లో పూర్తిగా బకాయిలు ఇప్పిస్తామని ఇప్పుడు ఎట్టి పరిస్థితుల్లోనూ అడ్మిషన్లు స్వీకరించాలని ఒత్తిడి చేశారు... దాంతో అడ్మిషన్లు తీసుకున్నాము.. పాఠశాలలు మొదలై నాలుగు నెలలు గడుస్తున్నా ప్రభుత్వము నయా పైసా విడుదల చేయడం లేదు... ఇలాంటి పరిస్థితుల్లో విద్యార్థులకు తిండి ఎలా పెట్టాలో మాకు అర్థం కావడం లేదు చివరికి మేము కూడా తినలేని పరిస్థితిలోకి వెళ్లిపోయాం అని వారు అధికారులకు విషధీకరించారు. భోజన నిర్వహణ భారం భరించే స్థితిలో తెలంగాణలోని బడ్జెట్ ప్రైవేట్ స్కూల్స్ లేవని వారికి వివరించారు. పాఠశాల విద్య ప్రాధాన్యత గురించి తెలిసినప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలను ఇంటికి తప్పి పంపించడం తప్ప నాకు వేరే గత్యంతరం లేదని నిడుదల నిధులు విడుదల చేసే వరకు ఈ పరిస్థితి కొనసాగుతుందని తెలియజేసేందుకు విచారిస్తున్నామని వారికి తెలియజేశారు. ఈ పరిస్థితులు తలెత్తకుండా నిధులు విడుదల చేయించి విద్యార్థుల భవిష్యత్తుతో పాటు వేలాది మంది ఉపాధ్యాయుల భవిష్యత్తు కూడా కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉన్నదని ఈ సందర్భంగా ఆ వారి దృష్టికి తీసుకువచ్చారు. విద్యతో పాటు భోజన వసతి కూడా ఉన్నదని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పైన తెలిపిన తేదీ వరకు పరిష్కారం చేయాలని మిమ్మల్ని వినయంగా అభ్యర్థిస్తున్నామని ప్రైవేట్ పాఠశాల వ్యవహర్తలు సంతకాలు చేసిన లేఖను మీడియాకు విడుదల చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన బాస్ స్కూల్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

## దిల్‌సుఖ్‌నగర్ లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్‌లో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు





**హైదరాబాద్, దిల్‌సుఖ్‌నగర్:** దిల్‌సుఖ్‌నగర్‌లోని లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్‌లో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలో విద్యార్థులకు తెలంగాణ పోరాటం గురించి, ఆ సమయంలో ప్రజలు చేసిన త్యాగాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ స్టడీ ఫోరం నుంచి పలువురు ప్రముఖులు హాజరయ్యారు. శ్రీ ఎన్. శ్రీనివాస్ చారి (అధ్యక్షుడు), శ్రీ టి. సత్యనారాయణ (ఉపాధ్యక్షుడు, పర్యావరణవేత్త), శ్రీ వేణుగోపాల్ (ఆలకార్యాదర్శి), శ్రీ వి. మధున చారి, శ్రీ సైదులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పాఠశాల చైర్మన్ డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణ విమోచన దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన వీరుల త్యాగాలను గుర్తుచేసుకుంటూ, విద్యార్థులు సమాజం కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా, అంతర్జాతీయ ఓజోన్ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా, ప్రొఫెసర్ వి. బాలకృష్ణ రెడ్డి గారు చైర్మన్ గోపాల్ రెడ్డి గారికి "ఉత్తమ పర్యావరణవేత్త" అవార్డును అందించారు. ఈ అవార్డు పర్యావరణ పరిరక్షణ పట్ల ఆయనకున్న నిబద్ధతకు గుర్తింపుగా ఇచ్చారు. ఈ వేడుకలు విద్యార్థులలో దేశభక్తిని, త్యాగ స్ఫూర్తిని నింపడమే కాకుండా, సమాజం మరియు పర్యావరణం కోసం కృషి చేయాలనే స్ఫూర్తిని కూడా కలిగించాయి.

## తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖ సంచాలకులుగా డా. ఏనుగు నరసింహారెడ్డి



**హైదరాబాదు, రోమింగ్ న్యూస్:** తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖ సంచాలకులుగా డా. ఏనుగు నరసింహారెడ్డిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసులు శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజాన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన ప్రస్తుతం మహబూబ్‌నగర్ రెవెన్యూ అదనపు కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు.

## నాటి పోరాటమే నేటి స్వేచ్ఛ జీవనాధారం

**కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నల్ల అండలు శ్రీరాములు**



**కొడకండ్ల, రోమింగ్ న్యూస్::** నాటి సాయుధ పోరాట యోధులు చేసిన పోరాట ఫలితంగానే నేడు నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి కలిగి స్వేచ్ఛగా రాజ్యాంగాన్ని అమలుపరచుకొని సంతోషంగా జీవించగలుగుతున్నామని కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ నల్ల అండాలు శ్రీరాములు అన్నారు సెప్టెంబర్ 17 ప్రజా పరిపాలన దినోత్సవం పురస్కరించుకొని ఆమె కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా స్థానికులను ఉద్దేశించి ఆమె మాట్లాడారు ఈ ప్రాంతానికి చెందిన నల్ల నరసింహులు ఠాను నాయక్ దర్గా నాయక్ కుటుంబ సభ్యులు

దొడ్డి కొమరయ్య షేక్ బందగి చాకలి ఐలమ్మ భీమ్ రెడ్డి నరసింహారెడ్డి ఆరుట్ల కమలమ్మ చకిలం యాదగిరిరావు కుందూరు వెంకటయ్య తదితరులు చేసిన పోరాట స్ఫూర్తితో నేడు స్వేచ్ఛ జీవితం అనుభవించగలుగుతున్నామన్నారు కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈరెంటి సాయి కృష్ణ డైరెక్టర్లు నారెడ్డి వెంకటరెడ్డి వలబోజు రమేష్ బత్తుల వెంకన్న నామాల ఈదయ్య గిరగాని క్రాంతికుమార్ దేశగాని నాగరాజు తదితరులు పాల్గొన్నారు

